


# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

21 ఫిబ్రవరి, 2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


### ఫిబ్రవరి 28 న మండల తహశీల్దార్

# ఆఫీసుల ముందు ధర్నాలు

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా
- ఎస్సి వర్గీకరణ శాస్త్రీయంగా జరగాలి
- క్రిమి లేయర్ విధానం వద్దు
- యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని




**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 20:-** యంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట్ర కమిటీ నిర్ణయాలను రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వస్కుల మట్టయ్య, నల్గొండ జిల్లా కార్యదర్శి వసుకుల సైదక్క , రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీలతో కలిసి మిర్యాలగూడ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి మాట్లాడుతూ యంసిపిఐ (యు) వ్యవస్థాపక నేత, వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు ఐదు ఎన్నికల విజేత, భూస్వామ్య దోపిడీ పాలకవర్గాల కు సింహ స్వప్నం, కమ్యూనిస్టు సామాజిక ఉద్యమ పితామహుడు అసెంబ్లీ టైగర్ అమరజీవి మద్ది కాయల ఓంకార్ గారి శతజయంతి వార్షికోత్సవాలు సంవత్సరం పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని అందులో బాగంగా 2025 మే12 న వారి పుట్టినరోజు ఈ శతజయంతి వార్షికోత్సవాలు వరంగల్ జిల్లా మచ్చాపూర్ వద్ద నిర్మాణం అయిన వారి స్మారక స్థూపం వద్ద ఘనంగా పారంబించి 12 నెలలు పాటు రాష్టం లోని 33 జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఘనంగా నిర్వహించి హైదరాబాద్ లో భారీ సభ నిర్వహించాలని 2026 మే12న వరంగల్ జిల్లాలో శత జయంతి ఉత్సవాలు నిర్వహించాలనీ నిర్ణయించినట్టు తెలిపారు. 1986లో బిసి రిజర్వేషన్ పై, మురళీధర్ రావు కమీషన్ సిఫార్సుల అమలు కోసం వారు చేసిన కృషి నాడు కమ్యూనిస్టు పార్టీ లు బిసి రిజర్వేషన్ కు వ్యతిరేకంగా తీసుకొన్న నిర్ణయం ఎలా తప్పో వర్గ వ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ కావాలని, ఆదివాసీ గిరిజన ప్రజలకు స్వయం నిర్ణయాధికారం కావాలని అందుకు భద్రాచలం రాజధానిగా ప్రకటించాలని అనుసూచిత గిరిజన ప్రాంతాల్లో కి గిరజనేతరుల వలుసలు అరికట్టాలని, ఆదివాసీ గిరిజనులకు కల్పించిన అన్ని చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్ ముందు పదిహేను రోజులు ధర్నాలు పోరాటాలు నిర్మాణం చేసి అసెంబ్లీ వేదికగా రాజి లేని పోరాటాలు నిర్మాణం చేశారు, కమ్యూనిస్టులు సాగించు కొంటున్న భౌతిక దాడులు, సైద్ధాంతిక ఘర్షణలు ద్వారా కమ్యూనిస్టు ఉద్యమ త్యాగాలు ఫలాలు పలచన అవుతున్నాయని అంగీకారం ఉన్న మేరకు అయిన వ్యక్తిగత హింసావాదం అనుసరించే పార్టీలను మినహాయింపు చేసి మిగిలిన కమ్యూనిస్టు పార్టీలు ఐక్యకార్యాచరణలోకి రావాలని తీవ్ర కృషి చేసి ఒకే వేదికపై పైకి తీసుకొచ్చి నేడు అదే వేదికపై కమ్యూనిస్టు వామపక్షాలు పోరాటాలు నిర్వహించే విదంగా పటిష్టమైన మార్గం ఏర్పాటు చేశారని ఆలాంటి మహోన్నత మార్క్సిస్టు మహొద్యమ నేత కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని యంసిపిఐ(యు) రాష్ట్ర కమిటీ నిర్ణయంను అన్ని వర్గాల ప్రజలు ఆదరించాలని పిలుపు నిచ్చారురానున్న శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో జనాభా నిష్పత్తి ప్రకారం, అన్ని రంగాల్లో ఉన్న ప్రజలకు అనుకూలంగా బడ్జెట్ రూపోందించి రాష్ట్ర అభివృద్ధికి తలమానికంగా బడ్జెట్ కెటాయింపులు జరుగాలని ఈ లోపు బిసిలకు సబ్ ప్లాన్ రూపోందించి, అన్ని వర్గాలకు ప్రాదాన్యత ఇవ్వాలని, మహిళా సంక్షేమానికి, యువజన, ఉద్యోగ వర్గాలకు, విద్యా రంగానికి, ఆరోగ్య రంగానికి, వ్యవసాయ రంగానికి, పారిశ్రామిక రంగానికి జనాభా నిష్పత్తిలో ప్రభుత్వం రంగం ను ప్రోత్సాహంతో ముందుకు తీసుకు వెళ్ళే విధంగా తాగు, సాగునీరు, సాగునీటి ప్రాజెక్టుల బడ్జెట్ కెటాయింపులు శాస్త్రీయంగా చేయాలని ఇందుకోసం యంసిపిఐ(యు) పార్టీ దశల వారిగా ప్రజా ఆందోళన కార్యక్రమాలను నిర్మాణం చేయాలని ప్రజా సంఘాలు ఎక్కడిక్కడ ఆయా రంగాల్లో శాస్త్రీయమైన కెటాయింపు కోసం ఉద్యమాలు నిర్మాణం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అందులో బాగంగా ఈ నెల 28న అన్ని తహసీల్దార్ ఆఫీసు ల ముందు ధర్నాలు చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందన్నారు. కమ్యూనిస్టు ప్రణాలిక విడుదల అయిన ఫిబ్రవరి 21 న రెడ్ బుక్ డే నిర్వహించాలని ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా శాఖలు అన్ని స్టడీ సర్కిల్సు నిర్వహించాలని రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చిందనీ తెలిపారు.

### ప్రజాసమస్యలపై పోరాడి ఎన్ఎస్ఆర్ ఆశయాలను

# సాధించాలి




మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 20:-** ప్రజాసమస్యలపై తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, మాజీ ఎమ్మెల్యే నంద్యాల శ్రీనివాస్రెడ్డి (ఎన్ఎస్ఆర్) స్ఫూర్తితో పోరాడి ఆయన ఆశయాలను సాదించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. గురువారం స్థానిక సీపీఎం కార్యాలయంలో ఎన్ఎస్ఆర్ 6వర్ధంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్ఎస్ఆర్ అంటే ఒక వ్యక్తి కాదని ఆయన ఒక శక్తి అని కొనియాడారు. నిత్యం పీడిత ప్రజల కోసం పనిచేశారని, సంపన్న వర్గంలో పుట్టి పేద ప్రజల కోసం ఉద్యమాలు చేసారని గుర్తు చేశారు. ఆయన చేసిన త్యాగాలు, ఉద్యమాలు మరవలేదని, ఆయన చూపిన మార్గంలో ఉద్యమాలు చేసి ప్రజలను చైతన్య వంతులను చేయాలన్నారు. దేశానికి కమ్యూనిస్తులు అవసరమని, ప్రతి ఒక్కరికి కూడు, గూడు, ఉపాధి, విద్య, వైద్యం ఉచితంగా అందిచాలన్నారు. పాలకుల విధానాలతో ప్రజలు విసిగిపోయినారని త్వరలోనే తిరుగుబాటు వచ్చి ప్రజా పోరాటాలు జరుగుతాయన్నారు. ఎన్ఎస్ఆర్ ఆశయాలకు అనుగుణంగా కార్యకర్తలు పని చేయాలని, ప్రజా సమస్యలపై ప్రజా ఉద్యమాలు చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవినాయక్, పోలేబొయిన వరలక్ష్మి, వినోద్ నాయక్, సీనియర్ నాయకురాలు గాదె పద్మ, టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, సిఐటియు నాయకులు తిరుపతి రామ్మూర్తి, కోటిరెడ్డి, ఉర్మిల, అరుణ, గోవర్దనా, లక్ష్మీ నారాయణ, రాంచంద్రు, మట్టా రెడ్డి పాల్గొన్నారు.




## నిక్షయ్ శివిర్ కార్యక్రమాన్ని తనిఖీ చేసిన డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం

2



## మేళ్లచెర్వు జాతరకు ముమ్మర ఏర్పాట్లు

2

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అమలుకై పోరాడుదాం





**గరిడేపల్లి నవభూమి:** సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ అమలుకై హైదరాబాదులో ఇందిరాపార్క్ దగ్గర బహిరంగ సభకు తరలి వెళ్లిన సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ వెలిదండ గ్రామ కార్యకర్తలు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి పోటు లక్ష్మయ్య గ్రామ కార్యదర్శి మేకల కనకారావు పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు: ప్రజాస్వామ్య పాలనకై ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు ఇచ్చిన హామీలు ఉచిత బస్సు సౌకర్యం తప్ప ఏ ఒక్కటి హామీ పూర్తిస్థాయిలో అమలు చేయలేదు దుస్థితిలో ఉందని నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని మహిళలకు 2500 ఇవ్వాలని వంటగ్యాస్ 500 కే ఇవ్వాలని రైతులకు రైతుబంధు అమలు చేయాలని కౌలు రైతులకు రైతుబంధు ఇవ్వాలని వృద్ధులకు 4000 పింఛను అమలు చేయాలని నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేస్తూ హైదరాబాద్ బహిరంగ సభకు వెళ్లడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మా శెట్టి అంజయ్య సిహెచ్ పెద్ద సాంబయ్య చింతమల్ల అంజయ్య అమ్మటి వెంకటయ్య శ్రీనివాస్ రెడ్డి వల్లపు దాసు లచ్చయ్య వల్లపు దాసు వెంకటి సిహెచ్ లక్ష్మయ్య జిలకర ముత్తయ్య వల్లపు దాసు నరేష్ కామల్ల సుందరయ్య కామల్ల శ్రీను మేకల రాజేశ్వరి వల్లపు దాసు సంతోష్ సువార్త కామల్ల భాగ్యమ్మ కామల్ల శైలజ గండు నాగేంద్ర నెమ్మది బిక్షం మల్లేష్ తదితరులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆఫ్ నేరేడుచర్ల ఆధ్వర్యంలో ప్యాడ్స్ పెన్నులు ఎస్సెస్సీ విద్యార్థిని విద్యార్థులకు అందజేత

**గరిడేపల్లి నవభూమి:** త్రిపురం సుధాకర్ రెడ్డి గరిడేపల్లి ఆర్థిక సహకారంతో జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల గడేపల్లి నందు ప్యాడ్స్ పెన్నులు పంపిణీ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అనేది సేవే మార్గముగా విద్యారంగానికి వైద్య రంగానికి దివ్యాంగులకు నిరుపేద కుటుంబాలకు స్వచ్ఛంద సేవ చేస్తూ పని చేయుచున్నది విద్యార్థిని విద్యార్థులు మంచిగా చదువుకొని మీ భవిష్యత్తును తల్లిదండ్రుల ఆశయాలను జిపిఏ మరియు పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తారని జిపిఏ సాధించిన విద్యార్థులకు వెయ్యినూటపదార్లు క్లబ్బు సభ్యుడైన సరికొప్పుల నాగేశ్వరరావు బహుమానం ప్రకటన చేశాడు ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు గుండ్రేటి సైదిరెడ్డి కార్యదర్శి చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి లాయర్ విశ్వనాథ్ సరికొప్పుల నాగేశ్వరరావు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి వై బుచ్చిరెడ్డి పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొనినారు




### నిక్షయ్ శివిర్ కార్య క్రమాన్ని తనిఖీ చేసిన

# డిఎంహెచ్ఓ డాక్టర్ కోటాచలం



**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు తనిఖీలో భాగంగా వార్డు ఫార్మసీ ,ఓ.పి విభాగాలను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు .వారు మాట్లాడుతూ సిబ్బంది అందరూ సమయపాలన పాటించాలి అన్నారు.తదుపరి గారకుంట తండా గ్రామంలో నిక్షయ్ శివిర్ క్యాంప్ ను డి ఏం హెచ్ ఓ కోటాచలం ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఎంహెచ్ ఓ మాట్లాడుతూ రెండు వారాలు నుండి దగ్గు ,జ్వరం ,మరియు బరువు తగ్గిపోవడం, రాత్రిపూట జ్వరంతో కూడిన చెమట పట్టడం, దగ్గినప్పుడు రక్తపు పడటం, దగ్గు ఆయాసం ఉన్న ప్రతి ఒక్కరు ఈ వంద రోజుల నిక్షయ్ శివిర్ కార్యక్రమంలో పాల్గొని పరీక్షలు చేయించుకోవాలన్నారు .టీ.బీ రహిత సమాజం నిర్మించడంలో ప్రజలు అందరూ భాగస్వాములు కావాలన్నారు .ఈ కార్యక్రమంలో టి. బి అనుమానిత లక్షణాలు ఉన్న వారందరికీ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు . ఈరోజు 51 మందికి తెమడ పరీక్షలు చేశామన్నారు. మరియు 13 మందిని %ఇ తీ్ఖఎ% కొరకు ఏరియా హాస్పిటల్ హుజూర్నగర్ కు రిఫర్ చేయడం జరిగిందన్నారు హెచ్.ఐ.వి టెస్టులు కూడా నిర్వహించడం జరిగిందన్నారు. అందరికీ బిపి ,షుగర్ పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మరియు రేపు కూడా ఈ కార్యక్రమం కాల్వపల్లి లో నిర్వహించడం జరుగుతుందన్నారు .కావున చుట్టుపక్కల గ్రామాల వారు ఈ క్యాంపుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి .నరేష్ వీరయ్య టీ.బీ నోడల్ సూపర్వైజర్ అంజయ్య గౌడ్, అశోక్ ,సాయి ఎంపీహెచ్ఏ శ్రీనివాస్ ,ల్యాబ్ టెక్నీషియన్ ఉపేందర్, గ్రామ కార్యదర్శి రమ్య ,ఎస్ టి ఎస్ మమత విజయ ,కవిత , ఐ సి టి సి కౌన్సిలర్ విజయ్ కుమార్ ,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మేళ్లచెర్వు జాతరకు ముమ్మర ఏర్పాట్లు

**మేళ్లచెర్వు-నవభూమి** : వారం రోజుల్లో నిర్వహించే మహాశివరాత్రి జాతరకు మేళ్లచెర్వులోని ఇష్టకామేశ్వర సమేత స్వయంభూ శంభులింగేశ్వరస్వామి దేవాలయాలంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం క్యూలైన్లు, వారికి ఎండ వేడిమి నుంచి ఉపశమనం కోసం ఆలయ ప్రాంగణంలో చలువ పందిళ్లను ఏర్పాటుకు పనులు సాగుతున్నాయి. ఆలయ గోపురాలకు రంగులు వేసే ప్రక్రియతో పాటుగా ఆలయ పరిసరాలను, ప్రభల నిర్వహణ ప్రదేశాలను, ఎద్దుల పందేల నిర్వహణ ప్రదేశాలను, పార్కింగ్ స్థలాలను, కంపచెట్లు తొలగింపు ప్రక్రియ కొనసాగుతుంది.ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష మహాశివరాత్రి జాతర నిర్వహణ పనులపై అన్నిశాఖల అధికారులతో నేడు (గురువారం) ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం కలెక్టర్ తేజస్ నందలాల్పవార్ అధ్యక్షతన నిర్వహించనున్నారు. జాతర విజయవంతానికి అధికారులకు, ప్రజాప్రతినిధులకు పలు సూచనలు కలెక్టర్ చేయనున్నారు. ఇందుకోసం ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేసినట్లు ఆలయ ఈవో కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.దుకాణాలకు బహిరంగ వేలం పాట మహాశివరాత్రి జాతరకు వచ్చు భక్తులకు జాతర ఐదు రోజుల పాటు అన్నప్రసాద వితరణ కోసం బహిరంగ దరఖాస్తులను సీక్రెట్ టెండర్ ప్రక్రియ ద్వారా స్వీకరిస్తున్నారు. ఆసక్తి కలిగిన వారు దేవాలయ కార్యాలయంలో రూ.10 వేలు దరావత్తు చెల్లించి 20వ తేదీ ఉదయం 11 గంటల నుంచి 21వ తేదీ ఉదయం 11 గంటల్లోగా టెండర్ దాఖలు చేసుకోవాలన్నారు. టెండర్లను 21న అదనపు కలెక్టర్ రాంబాబు ఆ?ధ్వర్యంలో ఓపెన చేస్తామన్నారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు చేసే వివిధ దుకాణాల స్థల కేటాయింపుల కోసం 22వ తేదీన ఆలయ ప్రాంగణంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నందున దుకాణాల నిర్వాహకులు వేలం పాటలో పాల్గొనాలని ఆలయ ఈవో కొండారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.



## రైతుల గురించి బీఆర్ఎస్ మాట్లాడటం హాస్యాస్పదం

**సూర్యాపేట నవభూమి** : రూ.లక్ష రుణమాఫీనే ఐదు సార్లకు పూర్తిచేసిన బీఆర్ఎస్ రైతుల గురించి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం సమీపంలోని పెద్దగట్టు లింగమంతుల స్వామిని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్పవార్, ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, వేముల వీరేశం, బత్తుల లక్ష్మారెడ్డిలతో కలిసి దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం జాతరను పరిశీలించి, విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరకు రావడం, లింగమంతులస్వామిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. పెద్దగట్టుపైకి ఘాట్రోడ్డుతో పాటు శాశ్వతపనులు చేపట్టేందుకు సీఎం రేవంతరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పెద్దఎత్తున నిధులు మంజూరు చేయిస్తామన్నారు. రైతుల ఉసురు తగిలే మాజీ సీఎం కేసీఆర్ కుమార్తె, ఎమ్మెల్సీ కవిత జైలు పాలైందని, బీఆర్ఎస్ ఓటమి పాలైందన్నారు. పదేళ్ల తర్వాత రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం వచ్చిందని, పేదలకు ఇళ్లు కట్టించే శక్తిని ప్రసాదించాలని లింగమయ్యను కోరుకున్నట్లు తెలిపారు. జాతరను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం రూ.5కోట్లు నిధులు విడుదల చేసిందని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా వసతులు కల్పించడంపై హర్షం వ్యక్తం చేశారు. పదేళ్లలో ఎస్ఎల్బీసీ, బ్రాహ్మణవెల్లెంల, శ్రీరాంసాగర్ కాల్వలు తీయలేదన్నారు. సూర్యాపేటకు నీరు ఇవ్వలేదు, గంధమల్ల ప్రాజెక్ట్ పూర్తి చేయలేక ఆలేరును ఎండబెట్టిన చరిత్ర బీఆర్ఎసదేనన్నారు. పదేళ్లు కల్వకుంట్ల కుటుంబం అధికారంలో ఉన్నపుడు ఆస్ట్రేలియా, అమెరికా, లండనలో కాకుండా దురాజ్పల్లిలో ఎందుకు బోనం ఎత్తలేదని కవితను ప్రశ్నించారు. అధికారం కోల్పోయాక దురాజ్పల్లి గుర్తుకు వచ్చిందా అని ఎద్దేవా చేశారు. స్థానిక ఎమ్మెల్యే జగదీషరెడ్డికి ప్రజలను చూసే ఓపిక లేదని, ఆయనకు డబ్బు తప్ప మరో ధ్యాస లేదన్నారు. మంత్రి వెంట పర్యాటకాభివృద్ధి సంస్థ చైర్మన పటేల్ రమేషరెడ్డి, ఆలయ చైర్మన పోలెబోయిన నర్సయ్యయాదవ్, ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తంరెడ్డి, పబ్లిక్ క్లబ్ చైర్మన కొప్పుల వేణారెడ్డి ఉన్నారు.



# వన సేవకుడు కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ చేయూత

### పేద ప్రజల అండగా ఉన్న హెచ్ఎన్ఎస్ బ్రదర్స్‌ను అభినందించిన బిఆర్ఎస్ జిల్లా నాయకులు వి.రాంరెడ్డి శంబిరెడ్డి



**గరిడేపల్లి నవభూమి:** మండల పరిధిలో ఉన్న గార కుంట తండా గ్రామపంచాయతీ పల్లె ప్రకృతి వనంలో వన సేవకుడిగా జీవనం సాగిస్తున్న గ్రామానికి చెందిన ఆవురెల్లవెంకటేశ్వర్లు ఇటీవల అనారోగ్యంతో బాధపడి ఖమ్మం హాస్పిటల్లో చికిత్స పొందినాడు అట్టి విషయాన్నీ గుర్తించిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుగులోతు నీలా హేమ్లా నాయక్ నరేందర్ నాయక్ ఆ కుటుంబానికి ఎంతో అంతో సహాయపడాలని చెప్పి గ్రామానికి చెందిన ఆవురెల్ల వెంకటేశ్వర్లు కుటుంబానికి వారి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి 25 కేజీల బియ్యం మరియు నెలవారి మందుల ఖర్చుకు నగదు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు వీరం రెడ్డి శంబి రెడ్డి ని పిలిచి వారి కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది గ్రామంలో ఎవరికైనా ఏ ఆపద వచ్చిన ఏటువంటి పరిస్థితుల్లో ఉన్నా కూడా హెచ్ఎన్ ఎస్ బ్రదర్స్సభ్యులను సంప్రదించి వారి సహాయ సహకారాలు పొందాలని ముందు ముందు కూడా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటామని ఆ సభ్యులు అన్నారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు షాంపూ నాయక్ హేమ్లా నాయక్ రవీందర్ నాయక్ నరేందర్ నాయక్ శ్రీనివాస్ నాయక్ బచ్చల కురి కోటయ్య తదితరులు పాల్గొన్నారు

# పోచంపల్లి కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు నూతనంగా 8 శాఖలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతులు

**భూదాన్‌పోచంపల్లి నవభూమి** పోచంపల్లి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుకు నూతనంగా ఎనిమిది శాఖల ఏర్పాటు కోసం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అనుమతులు మంజూరు చేసిందని అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ సీఈవో సీత శ్రీనివాస్ తెలిపారు.సందర్భంగా వారు మాట్లాడుతూ భువనగిరి, నల్గొండ , వనపర్తి, నకిరేకల్, నాగూర్ కర్నూల్, కోదాడ ,బడంగ్పేట్, జనగాం, శాఖల కోసం అనుమతులు మంజూరయ్యాయని వారు తెలిపారు. దీంతో పోచంపల్లి అర్బన్ బ్యాంక్ శాఖలు 22 గా మారనున్నాయని వారన్నారు. ప్రారంభించిన అనతి కాలంలోనే ఉమ్మడి జిల్లాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా బ్యాంకు విస్తరణ కాబోతుందని అన్నారు. ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందిస్తూ బ్యాంకు అభివృద్ధి పదంగా ముందుకు తీసుకెళ్లడానికి సహకరిస్తున్న ఖాతాదారులు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే నూతన శాఖల ఏర్పాటు కోసం పనులు మొదలు పెడతామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు వైస్ చైర్మన్ భారత రాజేంద్రప్రసాద్, డైరెక్టర్లు కర్నాటి బాలసుబ్రమణ్యం ,ఏల హరిశంకర్ , సూరపల్లి రమేష్, రాపోలు వేణు, గుండు కావ్య, కర్నాటి భార్గవి ,కొండమడుగు ఎల్ల స్వామి ,బిట్టు భాస్కర్ , మాక్తల, తదితరులు ఉన్నారు.




# మహిళా కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా జాను



**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 20:-** మిర్యాలగూడ పట్టణానికి చెందిన షేక్ జాను రాష్ట్ర మహిళా కాంగ్రెస్ కార్యదర్శిగా నియమిస్తూ అఖిల భారత మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు అలకలంబ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు మొగిలి సునీతారావు నియమిస్తూ నియామక పత్రాలు హైదరాబాద్ గాంధీ భవన్ లో అందజేశారు. షేక్ జాను గతంలో మహిళా కాంగ్రెస్ జిల్లా కార్యదర్శిగా పని చేశారు. ఢిల్లి అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం చేశారు.

# దామరచర్ల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో రుతుక్రమంపై అవగాహన

**మిర్యాలగూడ నవభూమి, ఫిబ్రవరి 20:-** దామరచర్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎన్. చంద్రకళ ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా మహిళా సాధికారత కేంద్రంచే బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా, కిశోర బాలికలకు ఋతుక్రమంపై అవగాహన సదస్సు గురువారం దామరచర్ల గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా చంద్రకళ మాట్లాడుతూ బాలికలకు సమాజంలో సమస్యలు ఎదురైనప్పుడు, ధైర్యంగా ఎదుర్కోవాలని, ఒక లక్ష్యంను ఏర్పాటు చేసుకోవాలని, వారి భవిష్యత్తును బంగారు బాటగా మలచుకోవాలని వివరించారు. అదేవిధంగా గుడ్ యూనివర్స్ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు తబసుమ్ బాలికలకు అవగాహన కల్పించి రీ యూజబుల్ ప్యాడ్స్ అందజేశారు.కార్యక్రమంలో ఎంఇఓ ఎం. బాలాజీనాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వరూప బిఆర్పి కో ఆర్డినేటర్ హరిత, దామరచర్ల పిహెచ్సి డాక్టర్ నసిమా బేగం, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, సఖి లీగల్ కౌన్సిలర్ గీత, అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్, గురుకుల పాఠశాల విద్యార్థినులు, కిషోర బాలికలు, టీచర్స్ పాల్గొన్నారు.







# జిల్లా ఎంపిడిఓస్ టిజిఓ ఫోరం ప్రధాన కార్యదర్శిగా శర్మ, ఉపాధ్యక్షులుగా జ్యోతిలక్ష్మి







**మిర్యాలగూడ నవభూమి ఫిబ్రవరి 20:-** నల్లగొండ జిల్లా మండల పరిషత్ అధికారుల తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం (టీజీఓ)ఎన్నికలలో అధ్యక్షుడిగా కొండమల్లేపల్లి ఎంపిడిఓ జె.బాలరాజరెడ్డి,మిర్యాలగూడ ఉపాధ్యక్షులుగా మిర్యాలగూడ పట్టణానికి చెందిన శాలిగౌరారం మండలం ఎంపిడిఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మ ప్రధాన కార్యదర్శిగా, సంయుక్త కార్యదర్శిగా డిఆర్డిఓ ఏపిడి నవీన్ కుమార్, కోశాధికారిగా కేతేపల్లి మండలం ఎంపిడిఓ బి.శ్రీనివాస్ రావు, కార్యవర్గ సభ్యులుగా నాంపల్లి ఎంపిడిఓ మేరీ సూర్యకుమారి, చిట్యాల ఎంపీడీఓ ఎస్.జయలక్ష్మి, మర్రిగూడ ఎంపీడీఓ సి.మున్నయ్యలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారనీ ఎన్నికల అధికారి, జడ్పి సిఇఓ ప్రేమ్ కరణ్ రెడ్డి తెలిపారు. వారి ఎన్నిక పట్ల మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది హర్షం ప్రకటించారు.

# దూసుకొచ్చిన మృత్యుశకటం

**చౌటుప్పల్, నవభూమి :** హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై ఘోర ప్రమా దం జరిగింది. అత్తగారింటికి కుటుంబంతో వెళ్తున్న వ్యక్తి కారుపైకి అతివేగంగా మరో కారు దూసుకొచ్చింది. డివైడర్ ఢీకొని అవతలి రోడ్డుపై ఉన్న కారు ను ఢీకొట్టడంతో తండ్రి, ఐదు నెలల కుమారుడు అక్కడికక్కడే మృతిచెందారు. భార్య పరిస్థితి విషమంగా ఉంది.పోలీసుల వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని పటాన్‌చెరుకు చెందిన సాయికుమార్(33), తన భార్య సింధూజ, ఐదు నెలల కుమారుడు వీరాన్స్, తల్లిదండ్రులతో కలిసి బుధవారం సాయంత్రం సూర్యాపేటలోని అత్తగారింటికి కారులో బయల్దేరాడు. సాయంత్రం 6 గంటల సమయంలో చౌటుప్పల్ మండల పరిధిలోని దండు మల్కాపురం వద్దకు చేరుకోగా.. విజయవాడ నుంచి హైదరాబాద్ వెళ్తున్న కారు అతివేగంగా డివైడర్‌ను ఢీకొట్టి అవతలి వైపు రోడ్డులో ఉన్న సాయికుమార్ కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సాయికుమార్, వీరా న్స్ అక్కడికక్కడే మృతిచెందాడు. సాయికుమార్ భార్య, తల్లిదండ్రులకు తీవ్ర గాయాలయ్యాయి. ఢీకొట్టిన కారులో ఉన్న ఇద్దరు కూడా గాయపడ్డారు. వాళ్లు వెంటనే ప్రైవేట్ వాహనంలో హైదరాబాద్‌లోని ఆస్పత్రికి వెళ్లారు. సాయికుమార్ భార్య, తల్లిదండ్రులను చౌటుప్పల్ పోలీసులు హైదరాబాద్‌లోని కామినేని ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

